# మీట్ మై డార్లింగ్

## పావని సుధాకర్

'స్వప్నట... స్వప్న....'

ఛీదరించుకుంటూ 'శఫీమేవి వీక్లీమూసి, మూలనున్న టేబిల్ మీద ఫోటోలో బస్ట్‌సైజులో వెనక్కి తిరిగి నవ్వుతూ చూస్తున్న పావ్రనావ్ మొహాన్నేసి కొట్టింది మహాలక్ష్మి—

వెధవరాతలు... వెధవరాతలు... మొన్నటి దాకా ఇండైరెక్ట్‌మెథడ్‌లోనే పోయూడు— . ఇవ్వాళేకంగా డైరెక్ట్—

'మహాలక్ష్మి'... 'పావ్రనావ్' — 'స్వప్న' — సొంతపేర్లే పెట్టేశాడు— రాయటానికి సిగ్గులేకపోతేసరి— ఇతగాడి రచన్లకు ఇన్స్పిరేషనో రెస్పిరేషనోట— ఆ 'స్వప్న' — దాన్ని — వీణ్ణీ— ఆ పత్రికల్నీ కుప్పపోసి — పెట్రోలేసి తగలెట్టెయ్యాలి— నన్నూ — నన్నూ — పేరుతో పత్రిక్కెక్కిస్తాడా? అదొక దేవత — నేనొకదెయ్యంట అందుకే కాబోలు వీధిలో కెళ్తే నలుగురూ స్ట్రేంజ్‌గా చూస్తున్నారు మొహంలోకి—

ఎంతసింపతీ— ఎంతసింపతీ! ప్రజల సింపతీ ఇంకుతో సంపాయించేసాడు— మండిపడింది మహాలక్ష్మి—

ఎలా వర్ణించాడు— పరమగయ్యాళిలా— దెయ్యంలా భూతంలా — రాక్షసిలా— 'పావ్రనావ్!' పళ్ళునూరింది కసిగా మహాలక్ష్మి— ఇతని ప్రతి కథకీ తనో విక్టిమ్ అయిపోతోంది.

—మరీ అంత అసహ్యంగా ఆకథలో వర్ణించినట్టే వున్నానా? ఆమెకే అనుమానం వచ్చింది— హఠాత్తుగా—

గబగబ బెడ్‌రూంలోకి నడచింది— నిలువుటద్దంలో తనని తాను పరీక్షగా చూసుకుంది—

ఇదేవుటి?— ఇలావున్నాను— దెయ్యంపిల్లలా నేనేనా? అమ్మో!!! నేనేనా? ఏడుపొచ్చింది. రేగిపోయి జీబూతం లావున్న జుట్టూ— మంకెనపూలలా ఎర్రటి కళ్ళూ,— జిడ్డుమొహం— నలిగిమాసిన చీర— చ... ఇదేట్టి— ఇలా వున్నాను— ఆశ్చర్యపోయింది ఒకప్పుడు అప్పుడే విచ్చిన లిల్లీపువ్వులా ఫ్రెష్‌గా, మడతనలగని చీరెలో నెమలి పిట్టల్లే గర్వంగా, సంతోషంగా తిరిగే ఆ మహాలక్ష్మి ఏమైపోయిందనీ— ఆమె ఆశ్చర్యం— భర్త సాహచర్యంలో సుఖంకంటే దుఃఖం— దుఃఖం కంటే— హింస, అవమానాల్నీ చవి చూసిందామె—

అమాయకంగా, ఆనందంగా తిరిగే ఆ నెమలి పిట్టను నాలుగ్గోడల మధ్యా బంధించి, ఈకలు పీకి రెక్కలు కత్తిరించి— హింసించి— ఆనందిస్తోన్న వ్యక్తి అచ్చంగా ఆమెకి తాళికట్టి తనదాన్నిగా చేసుకున్న పావ్రనావే—

తనస్థితి తలుచుకున్న కొద్దీ దుఃఖం పెరుగుతోందామెకు— దుఃఖం గుండెల్లో గడ్డకట్టుకు పోతోందిగానీ, కరిగికన్నీరై వర్షించని స్థితికి చేరుకుందామె మనఃస్థితి—

ఆలోచన్లను ఆపుతూ— నిద్రపోతున్న పిల్లాడు లేచి ఏడుపు లంకించుకున్నాడు— యాంత్రికంగా బెడ్‌వైపు నడచి జోకొడుతోంది మహాలక్ష్మి—

'లక్ష్మి!' చెవుడేవోన్నంత గట్టిగా— వులిక్కిపడేలా గావుకేక వీధిలోంచి— మళ్ళీక్షణం దాటకముందే— లక్ష్మి అంటూ ఇంకో డిగ్రీ హెచ్చుస్థాయిలో అరుపు—

"ఛీ.... దరిద్రం—" పైకేతిట్టుకుంది మహాలక్ష్మి 'లక్ష్మిట' లక్ష్మి— పక్షిలాగా— సణుక్కుంటూనడిచింది వీధిలోకి—

ఆమెలోని సున్నితత్వం అతని మొరటు దనంతో ఎప్పుడో రాటుదేలిపోయింది— 'ఎక్కడ చచ్చావ్?' తలుపు తీసీ తియ్యకముందే గొంతు తగ్గించి కఠినంగా అడిగాడు పావ్రనావ్.

విననట్టు వెళ్ళబోయింది మహాలక్ష్మి—

వొళ్ళు వుడికిపోయింది పావ్రనావకి. మెల్లిగా ఓ చేత్తో తలుపుజారేస్తూ, ఇంకోచేత్తో జుట్టుపట్టుకుని బలంగా గుంజాడు— 'అమ్మా!' అంటూ అతని చేతుల్లో పీక్కుపోతున్న జుట్టువిడిపించుకోబోయేంతలో వంగదీసి వీపు మీద దభీ.... దభీ మని బలంగా గుద్దాడు— శబ్దంరాకుండా నేలమీద వుండ జుట్టుకు పోయింది మహాలక్ష్మి—

బలంగా రెక్కపట్టి నించోపెట్టాడు పావ్రనావ్. 'వెళ్ళూ వెళ్ళి భోజనం వడ్డించు' లోగొంతుకతో అంటూ కఠినంగా ముందుకు నెట్టాడు.

ఆమె తూలుతూ— మళ్ళీ తన్నులు తినకుండా వుండడం కోసం నిలదొక్కుకుంటూ వంటింట్లోకి నడిచింది—

పెళ్ళయిన కొత్తల్లో కొంతలో కొంతనయం— ఇన్నితన్నులూ ఇంతక్రూరత్వం వుండేదికాదు. ఆమెని పెళ్ళిచూపుల్లో ఇష్టపడే చేసుకున్నాడు కూడాను— కొంతకాలానికి ఆమె అతనికి రోజూతినే కంచంలా— కుర్చీలా, బల్లలా అలవాటయిపోయింది— చూపులకీ, ఆలోచన్లకీ అడ్డొస్తూ కంట్లో నలకలా అన్పించడం మొదలైంది— సరిగ్గా అదే సమయానికి ఆమె వూళ్ళోని పెద్దమనిషి పుట్టింటి నించి వాళ్ళమ్మ పంపిన వేవో వచ్చి అందజేస్తూ— "ఇతన్ని కట్టుకున్నావ్ గనక సుఖపడిపోయావమ్మో— అదే మనకులం కానివాణ్ణి చేసుకుంటే— ఈ సుఖం, శాంతి వుంటాయా!"— అని పనిగట్టుకుని అనిపోయూడు—

అప్పట్నించేపావ్రనావ్‌లోని రాక్షసుడు బయటపడ్డాడు వికృత రూపం దాల్చాడు— శబ్దం రాకుండా నేలకరిపించెయ్యగలడు చప్పుడవ్వకుండా చెంపలు వాయించగలడు. అంతా నిశ్శబ్దంగా జరిగిపోతుంది— మూడో ప్రాణికి ఎవరికీ ఈ విషయం తెలీదు— ఆ రెండో ప్రాణి ఖర్మకాలి ఎవరన్నా దేబిరించినా, వాళ్ళెవరూ నమ్మరు. ఎందుకంటే — ఇతడో గొప్ప అభ్యుదయ రచయిత. జనాలందరికీ అతడంటే వెర్రి అభిమానం— పెళ్ళాం చేత పిలిచిన వెంటనే తలుపన్నా తీయించుకోలేని 'వెర్రినాగన్న'— అని వో బ్రహ్మాండమైన ఇమేజ్—

* * *

లుంగీ చుట్టుకొని వంటింట్లోకి నడచి విసుగ్గా డైనింగ్ టేబిల్ ముందు కూలబడ్డాడు పావ్రనావ్— అన్నీ సర్దేసి గోడకి జార్లబడి నించుంది మహాలక్ష్మి— ఆమెకి నీర్సంగా వుంది తల తిరగుతోంది— పొద్దుటెప్పుడో గొంతులో పోసుకున్న కాఫీ— ఫుల్‌స్టాప్ లేకుండా చేసిన చాకిరీ—

"ఎందుకు? అలా దేభ్యంలా— నా ఎదురుగ్గా—" విరాగ్గా నుదురు చిట్లించాడు కంచం జరుపు కుంటూ.

'ఇంత అందమైన మొహాన్ని చూడకుండా వుండలేక కసిగా మనసులో అనుకుని మెల్లిగా కదలి పక్కరూంలోకెళ్ళి నిద్రపోతున్న పిల్లాడి పక్కన చోటు చేసుకు పడుకుంది. ఉప్పెనలా దుఃఖం— మొహమంతా

నాకు తెల్సిన భార్యాభర్తలుండేవారు. భర్త అనుమానంతో అస్తమానూ భార్యను వేధించి, హింసించేవాడు— ఆ బాధ భరించలేక ఒకనాడామె ఆత్మహత్య చేసుకుంది— విషయం తెలిసాక చాలా బాధేసింది— అలాకాకుండా ఆమె ప్రాణం తీసుకోకుండా అతనికో గుణపాఠం నేర్పివుంటే ఎంత బావుణ్ణనిపించింది— ఈ కథకు ప్రేరణ అదే— ప్రాణం తీసుకోవాలనే తెగింపు వచ్చినప్పుడు అదే తెగింపుతో జీవితాన్ని బాగుచేసుకోవడంలో తప్పులేదని నా అభిప్రాయం— ఈ కథ ఇందులోని పాత్రలు, సంఘటనలు అన్నీ కేవలం కల్పితాలు— ఎవర్నీ వుద్దేశించి రాసినవి కావు —పావనీ సుధాకర్

కన్నీళ్ళతో తడిసిపోయింది— దుఃఖాన్ని నొక్కిపట్టడంవల్ల, గొంతు నొప్పిగా, బాధగా మండుతోంది— కళ్ళ ముందు చిక్కటి చీకటి పున్నట్టుంది ఆ చీకట్లో మసక వెల్తురు— వేకువలాంటి జ్ఞాపకం—

* * *

'విశ్వం లేడా?' తనదగ్గర కంటూ వచ్చి అడిగితే పులిక్కిపడి కళ్ళెత్తి చూసింది మహాలక్ష్మి—

'ఏమిటి పులిక్కిపడ్డారు?' ఇంకా దగ్గరకొస్తూ నిలువెత్తు చందనపు చెక్కడంలా ప్రభా— అన్నయ్య స్నేహితుడు.

"లేదు — లేదు—" కంగారుగా అంది లోపలి కెళ్ళబోతూ—

"ప్లీజ్! మహీ? ఒక్కక్షణం నీతో మాట్లాడాలి—" సున్నితంగా ఆమె చేతిని తాకీ తాకనట్టు తాకి ఆపాడు—

తన ప్రేమనంతా రెండుముక్కల్లో చెప్పాడు— ఆమె కిష్టమైతే అందర్ని ఎదిరించి పెళ్ళీ చేసుకుంటానన్నాడు. అతని నిజాయితీకి చలించిపోయింది— ఇంతటి ప్రేమను ఎందుకు వొదులుకోవాలని అన్పించింది.

"అమ్మా నాన్నలు ఇష్టపడితే తప్పక నిన్నే చేసుకుంటాను ప్రభూ" అంది.

"ఎందుకిష్టపడతారు? ఎలా ఇష్టపడతారు? నా కులం గోత్రం తెలిసి" ఆవేశంగా అడిగాడు ప్రభు—

"నేనొప్పిస్తాను" బింకంగా అంది—

"అది జరగని పనమ్మా— అయినా, నీకోసం జీవితమంతా ఎదురుచూస్తాను నాతోటి బతుకు పంచుకుంటానని ఒక్కమాట చెప్పు—" అర్థించాడు—

తనకళ్ళమ్మట నీళ్ళొచ్చాయ్— అతనంటే తనకి మొదట్నించి ఇష్టమే— గొప్ప ఆరాధన కూడాను— అయినా వాళ్ళకులంవేరు. అందుకే ఆశలు పెంచుకోలేదు— పెంచుకుంటే తెంచుకోవాలని తెల్సు—

"ఎందుకు ఆ ఏడుపు ఇంట్లో ఎవరోచచ్చినట్టు!" ఎప్పుడొచ్చాడో మరి గదిలోకి అసహనంగా అడిగాడు పావన్.

రెక్‌లెస్‌గా చూసింది మహాలక్ష్మి—

ప్రపంచంలోని అసహ్యమంతా ఆ చూపులో ప్రతిఫలించింది. ఆ చూపుకి తట్టుకోగల శక్తిలేక సీరియస్‌గా అద్దంలోకి చూస్తూ తల దువ్వుకోవడం మొదలెట్టాడు.




అద్దంలో అతని మొహం కన్పిస్తోంది—

సహించలేక పోతోంది మహాలక్ష్మి— ఏదేనా విసిరి అద్దం బద్దలు గొట్టేయాలన్పిస్తోంది— తన జీవితానికి మిగిలిపోయిందిదొక్కటే— అమృతం లాంటి ఈ జ్ఞాపకం ఆ జ్ఞాపకంతో ఈ జీవితమంతా బతగ్గలదు తను. అది కూడా దక్కనివ్వడు— అద్దంలో రాక్షసునిలా అతని ప్రతిబింబం—

ఇదంతా కలయితే బావుణ్ణు—

హే భగవాన్! నేను చచ్చిపోయినా బాగుణ్ణు— ఇదంతా వట్టిదై— ఈ పిల్లాడూ, ఇతనూ ఈ బంధం అన్నీ అబద్ధమై ఈ కాలం మళ్ళీ వెనక్కివెళ్తే ఎంత బావుణ్ణు—!! అప్పుడు తను ప్రపంచాన్ని ఎదిరించైనా సరే, ప్రభునే చేసుకుంటుంది— అమ్మా, నాన్న, అన్నా చెల్లెళ్ళూ ఏకమై వచ్చినా తను చలించదు— అలా జరిగితే—

వుహూ అలా జరగదు కదూ! ఎలా జరుగుతుంది? ఈ పక్కన పిల్లాడూ, ఎదురుగ్గా అతనూ,— ఈ జీవితం నిజం, తనుబతికున్నంత నిజం—

తనకేదో పెళ్ళికి ముందు ఎఫైర్ వున్నట్టు అనుమానం— కావాలని. ఆఫీసులోని కొలీగ్ స్వప్నని చేరదీసి మాయమాటలు చెప్పి కూడా కూడా తిప్పుకోవడం— మానసికంగా, శారీరకంగా తన్నిహింసించడం ఎంత కాలమని ఈ బాధలు భరించడం? పెళ్ళయి రెండేళ్ళు ఇంకా నిండలేదు— అయినా కొన్ని యుగాలైనట్టు వుంది. మనసు ముసలిదై మొండి కెత్తిపోయింది— ఇట్లా ఎంత ఆలోచించినా ఈ సమస్య తెగదు— ఒక నిశ్చయానికి వచ్చి తీరాలి— అనుకుంది— కొద్దికాలం క్రితం అన్నయ్య విశ్వం వొచ్చినప్పుడు మాటల సందర్భంలో ప్రభుకి పక్కవూళ్ళోనే గవర్నమెంట్ కాలేజ్‌లో లెక్చరర్ పోస్ట్ దొరికినట్టు చెప్పాడు— చీకటి మయమైన తన జీవితానికి వెలుగు ప్రసాదించడానికి అతడు వెనుకంజ వెయ్యడని ఆమె నమ్మకం— తెగింపుతో ఒక నిర్ణయానికి వచ్చిందామె.

* * *

పావన్‌కి ఆ రాత్రి ఆకాశంలో చుక్కలు నిరబోసుకున్న పిచ్చిదాని జుత్తులో చిక్కుకున్న

## డాక్టర్ కె.వి.కృష్ణకుమారి



# మీ సమస్య నా జవాబు

ఎస్.ఎస్.డి. కాకినాడ

ప్ర: అక్కా!... పొరపాటు జరిగిపోయింది... అదీ బహిష్టుఅయిన ఐదోరోజున... నా వివాహం మరొకరితో నిశ్చయమైవుంది.. గర్భిణీ వస్తుందన్న భయంతో ఆ రోజునుంచీ **NORACYCLINE-22 TABLETS** రోజుకి మూడు చొప్పున 22 రోజుల నుంచీ వేసుకుంటున్నాను... ముందే రావాల్సిన బహిష్టు ఇంతవరకూ రాలేదు...

జ: నీలో పశ్చాత్తాపం కన్నా భయమే ఎక్కువగా కన్పిస్తోంది. ఈ భయం తీరిపోతే తిరిగి తప్పటగుడు వెయ్యవన్న నమ్మకం ఏ కోశానా కన్పించటంలేదు. ఆ సంగతి వదిలేస్తే బహిష్టు ఐన ఐదవరోజున కలిస్తే గర్భిణీ వస్తుందనీ, అది రాకుండా రోజుకి మూడు మూడు టాబ్లెట్లు వేసుకోవాలనీ నీ కెవరు చెప్పారు? ఇప్పటి దాకా బహిష్ట్ రాకపోవటానికి కారణం నువ్వు వేసుకున్న ఆ టాబ్లెట్స్. తప్పటడుగులు స్వంత వైద్యం మానేసి ఇక ముందైనా బుద్ధిగా వుంటే నీ వంటికేమంచిది.

ఎస్.అనంత పద్మనాభాచారి (గుంటూరు)

అక్కా! ... నాకు నీర్సంగా వున్నప్పుడు .... గ్లూజోజ్ బాటిల్‌ను నరంద్వారా ఎక్కించుతుంటే పూర్తిగాఆరోగ్యంగా హాయిగా వుండగలుగుతాను .... ఇటీవల ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి గ్లూకోజ్ ఎక్కించమంటే ఆ డాక్టర్ నిరాకరించి అవమానించాడు. అతని మీద చర్య తీసుకోవాలని వుంది....

తప్పకుండా తీసుకో. నీలాంటి అజ్ఞానులక్కూడా అతి తేలిగ్గా దొరికేది డాక్టర్లేగా. రోగి నోటిద్వారా ఏమి తీసుకోలేని స్థితిలో వున్నప్పుడు శరీరం బాగా నీటిని కోల్పోయి అపస్మారకంలో వున్నప్పుడు నువ్వడిగిన బాటిల్ అవసరం వుంటుంది. నువ్వా స్థితిలో వున్నావా? గ్లూకోజ్ అనవసంగా ఎక్కించడం వల్ల రక్తం మరింత పలచ బడుతుంది. రక్తంలోకి రోగక్రిములు ప్రవేశించాయంటే ప్రాణాపాయం కూడా రావచ్చు. నీ మంచికోరి నీ అజ్ఞానాన్ని మందలించిన డాక్టర్‌మీద నువ్వు సరైన చర్య తీసుకోవాల్సిందే.

త్రిపురనేని బాలి (విజయవాడ)

తనకోసం తను బ్రతికేవాడు స్వార్థపరుడు. తన బ్రతుకు కోసం ఎందరినో ఒప్పేవాడు దుర్మార్గుడు. ఎందరి సంతోషం కోసమో తన ఆరోగ్యాన్ని పెట్టించేవాసరంటే ....

నీ అభిమానానికి సర్వదా కృతజ్ఞురాలిని.

డాక్టర్ రాణి (విశాఖపట్నం)

అక్కా!... నేనూ డాక్టర్నే ... అతనూ డాక్టరే...

ఎలా అవుతారు! నువ్వు డాక్టరంటే నమ్ముతాను. అంగట్లో పశువులా మెళ్ళో మూడు లక్షల అంకెను మూర్ఖుల వాడు కట్టుకున్నట్టు కట్టుకుని సంతలో పశువులా వ్యక్తిత్వాన్ని చంపుకున్న ఆ మనిషి డాక్టర్ ఎలా అవుతాడు? విద్యను కాదు గౌరవించాల్సింది వివేకాని: కుండ బ్రద్దలు కొట్టినట్టు చెప్పిన నీ నిర్ణయం హర్షనీయం.

ఆర్.ఎస్. (అహమ్మదాబాద్)

కృష్ణక్కా, ... నా వయసు 25 సం. నాకు దాదాపు 20 సం.గా డయాబెటిస్ వ్యాధి వుంది. రోజూ **Insulin injections** తీసుకుంటున్నాను. మాఇంట్లో రెండు వైపుల వారికీ నేనే ఏకైక సంతానాన్ని ... వంశం నిలవాలని – జబ్బు దాచి నాకు వివాహం చేశారు ....

జరిగిపోయిన దానికి విచారిస్తూ కూర్చుంటే **DIABETES** ఎక్కువ కావటం తప్ప ప్రయోజనం ఉండదు. ఈ జబ్బు వున్నంత మాత్రాన జీవితమే శూన్యమనకోటం అనుచితం. రేపేం జరుగుతుందో తెలియని ఈ జీవితంలో ఏ రోజుకారోజు సంతోషంగా గడిపితే చాలు. నీ **SEMEN** రిపోర్టు చూశాను. **80% Count** వుంది. నీ నిస్సహాయత నీలోని అసహాయతను నీకు లక్ష్యసిద్ధిని సాధించిపెట్టదు. నీ సెమెన్ నీభార్యకు ఇంజెక్ట్ చేస్తే తగిన ఫలితం వుంటుంది. ఈ విషయంలో నీ కోరిక ప్రకారం నన్ను సంప్రదించవచ్చు.

ఎస్.ప్రభావతి (మద్రాస్)

అక్కా! ... నేనే దురదృష్ట వంతురాల్ననుకుంటే నాకడుపున పడ్డ నేరానికి నా బిడ్డ నన్ను మించిన దురదృష్టవంతురాలు .... డాక్టర్ సలహా ప్రకారం ఇలా చెయ్యవచ్చా....

నీ బిడ్డకు 16 సం. వచ్చినా బ్రైన్ ఎదగక నాలుగు సంవత్సరాల పాపకున్న తెలివితేటలేవున్నాయి. దానికి తోడు విడవకుండా వచ్చే ఫిట్సు. మామూలు మనిషి అవుతుందనుకోటం అవివేకం. లోకం తెలియని ఆ పాప చుట్టూ జేరే రౌడీలను ఎంతకని కాపలా వేయగలవు? నువ్వు సంప్రదించిన సైకియాట్రిస్ట్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం ఆ పాపకు ట్యూబెక్టమీ చేయించటమే ప్రస్తుత కర్తవ్యమనిపిస్తుంది.

ఎస్.ఎన్.వి (విశాఖపట్నం)

అక్కా!.... వాడంటే నా ప్రాణం. వారికీ అంతే. ఐతే వారి గురించి నేను పుకార్లు విన్నాను. అందుకే ఆయన ఇంటికి రాగానే అనురాగమంతా ఆవిరైపోయాయి...

నీ సంసారాన్ని చేతులారా నువ్వే నాశనం చేసుకుంటున్నావు. ప్రేమా అనురాగాల్ని పటిష్టం చేసేది. సరైన అవగాహన, సహనం, క్షమాగుణం కానీ, కోపతాపాలూ పంతాలూ పట్టింపులూ కావు. కోపంతో దేనిని ఎప్పుడూ సాధించలేము. ప్రేమతో మనం సాధించలేనిది లేదు. పొందలేనిదంటూ వుండదు.

*


డాక్టర్ కె.వి.కృష్ణకుమారి
ఫీవర్ హాస్పిటల్ ఎదుట,
నల్లకుంట
హైదరాబాద్ 500 044.


పిచ్చిపూలలా కన్పించాయి. చంద్రుడు పొట్టలున్న సింహాచెలం గుండులా అన్పించాడు— అతనికి మహాలక్ష్మి పిల్లాడూ ఏం అయ్యారో అర్థం కాలేదు. ఆమె పుట్టింట్లో లేదని మాత్రం తెలిసింది—

* * *

ట్రైన్ వేగంగా పరిగెడుతోంది— "మహా, బాబుచూడు ఎలా నిద్రపోతున్నాడో"— గుండెలమీద ఆడుకుంటూ నిద్రపోయిన బాబుని సంబరంగా చూపిస్తూఅన్నాడు ప్రభు—

కిటికీ పక్కన కూర్చుని బయటికి చూస్తోన్న మహాలక్ష్మి తలతిప్పిచూసి అతని సంబరానికి ఆప్యాయంగా నవ్వింది—

ఆమెని పట్టించుకోకుండా బాబునే గమనిస్తూ మెలుకువ రాకుండా బాబు చుట్టూ జాగ్రత్తగా చేతులుంచా డు ప్రభు—

ఏదో స్టేషన్‌లో ట్రైన్ ఆగింది. కాజ్యువల్‌గా చూస్తోంది మహాలక్ష్మి బయటికి— ఆమె అందంగా వుంది— ఆరోగ్యంగా వుంది. అన్నిటికీ మించి ఆనందంగా వుంది.

'లక్ష్మీ!' ప్లాట్‌ఫాం మీంచి ఆశ్చర్యంతో కూడిన పిలుపు. మరుక్షణం కంపార్ట్‌మెంట్‌లో వున్నాడు పావ్రాన్.

'నువ్వు... నువ్వు... ఏమైపోయావ్—?'... అతనికి తడబాటుగా వుంది— మాటలు దొరకడం లేదు.

అతని మాటలు విన్పించుకోకుండా పక్కకి తిరిగి 'ప్రభూ!" అనిపిల్చింది మహాలక్ష్మి—

'ఏం?' కళ్ళెత్తి చూసాడు ప్రభు పడుకునే—

"హి ఈజ్ మై... ప్రభూ" పత్తిపలుకుతూ అంది "ప్రభూ, మీట్ మిస్టర్ పావ్రాన్, ఎ వెల్ నోన్ రైటర్" క్లుప్తంగా పరిచయం చేసింది— గిరుక్కున వెనుతిరిగాడు పావ్రాన్—

"ప్రతి మహాలక్ష్మి ఎవరికో ఒకరికి స్వప్నే" కిటికీ పక్కనించి దూసుకుపోతున్న పావ్రాన్ చెవిలో గింగురుమన్నాయి మహాలక్ష్మిమాటలు— *